

వేడుకల్లో జేఎన్‌టీయూ వీసీ కిషన్‌కుమార్‌రెడ్డిని శాలువాతో సన్మానించి జ్ఞాపికను అందజేస్తున్న అవంతి విద్యాసంస్థల చైర్మన్ ఎం.శ్రీనివాసరావు

## కష్టపడి చదివితే ఉజ్వల భవిష్యత్

**● జేఎన్‌టీయూ వీసీ ప్రొఫెసర్ టి.కిషన్‌కుమార్ రెడ్డి**

**మన్సూరాబాద్, సెప్టెంబరు 13(ఆంధ్రజ్యోతి):** సాంకేతిక పరిజ్ఞానంలో వస్తున్న మార్పులను విద్యార్థులు ఎప్పటికప్పుడు అందిపుచ్చుకుని ఇష్టంతో కష్టపడి చదివితే ఉజ్వల భవిష్యతు ఉంటుందని జేఎన్‌టీయూ వైస్‌చాన్సలర్ ప్రొఫెసర్ టి.కిషన్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. అవంతి గ్రూప్ ఆఫ్ కాలేజేస్ ఆధ్వర్యంలో శనివారం నాగోల్ జైపురికాలనీలోని కళ్యాణలక్ష్మి గార్డెన్స్‌లో డిగ్రీ, పీజీ విద్యార్థుల స్నాతకోత్సవం నిర్వహించారు. అవంతి విద్యాసంస్థల చైర్మన్, ఏపీ మాజీ మంత్రి ఎం.శ్రీనివాసరావుతో కలిసి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రొ.కిషన్‌కుమార్‌రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. గ్రాడ్యుయేషన్ పొందిన విద్యార్థులకు పట్టాలు, వివిధ రంగాల్లోని ప్రతిభావంతులకు మెడల్స్ కూడా అందజేశారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. వేడుకల్లో టీజీసీహెచ్‌ఈ-2 వైస్‌చైర్మన్ ప్రొఫెసర్ ఎస్కే మహమ్మద్, ఓయూ పరీక్షల నియంత్రణాధికారి ప్రొఫెసర్ కె.శశికాంత్, ది హిందూ దినపత్రిక సీనియర్ ఉపసంపాదకుడు రవికాంత్‌రెడ్డి, టాలెంట్ అక్విజేషన్ సదర్లాండ్ సీనియర్ డైరెక్టర్ డాక్టర్ కె.లక్ష్మణ్‌కుమార్, ఈశ్వరీయ బ్రహ్మకుమారీస్ బాగ్‌అంబర్‌పేట బ్రాంచ్ ఇన్‌చార్జి శ్రీలత, అవంతి విద్యాసంస్థల ప్రధానకార్యదర్శి డా.ఎం.ప్రియాంక, కళాశాల ప్రిన్సిపాల్ డా.రాకేష్ మానుక, హెచ్‌ఆర్ డైరెక్టర్ డా.వై.జయప్రద, వివిధ బ్రాంచ్‌ల ప్రిన్సిపాళ్లు, అధ్యాపకులు పాల్గొన్నారు.

# Learning does not stop with graduation: JNTU Hyderabad V-C

**The Hindu Bureau**
HYDERABAD

Vice-Chancellor of Jawaharlal Nehru Technological University-Hyderabad, T. Kishen Kumar Reddy has advised students to adapt to new technologies, stating that learning is a continuous process and wouldn't stop at the graduation.

"Learn foreign languages along with programming languages," he said at the Graduation and Achievers Day of Avanthi Group of Institutions.

Telangana State Council of Higher Education vice-chairman S.K. Mahamood, Osmania University exam controller K. Shahikanth explained the road ahead for the graduates and said it is lined with challenges as well as opportunities.

Toppers from various streams were felicitated with medals. Over 1,000 students received their graduation certificates.

# పీజీయే బెటర్!



**ట్రెండ్ మారుస్తున్న బీటెక్ విద్యార్థులు**
**యూఎస్‌లో ఇటీవలి పరిణామాల ఫలితం**
**పీజీ కోర్సులకు పెరుగుతున్న దరఖాస్తులు**
**నౌకరీ డాట్ కామ్ సర్వేలో వెల్లడి**

సాక్షి, హైదరాబాద్: విద్యార్థుల్లో ఇటీవలి కాలంలో ఇంజనీరింగ్ తర్వాత ఏం చేయాలనే ఆలోచన ఎక్కువైంది. కొందరైతే కన్సల్టెన్సీలను ఆశ్రయిస్తున్నారు. వివిధ రకాల ఆన్‌లైన్ ప్లాట్ ఫాంల్లోనూ వివరాలను రాబడుతున్నారు. రెండేళ్ళ క్రితం వరకైతే కొంత స్పష్టత ఉండేది. ఏదో ఒక సాఫ్ట్‌వేర్ ఉద్యోగంలో చేరిపోవడం లేదా ఎమ్మెస్ కోసం అమెరికా లాంటి దేశాలకు వెళ్లిపోవడం చేసేవారు. క్యాంపస్ నియామకాలపై పెద్ద ఎత్తున ఆశలు పెట్టుకునే వాళ్ళు. రాకపోతే ఏదైనా కొన్ని కోర్సులు నేర్చుకుని ఆఫ్ క్యాంపస్‌లో ఉద్యోగాలు సంపాదించాలనే బలమైన అభిప్రాయంతో ఉండే వాళ్ళు. అయితే ఇటీవలి పరిణామాల నేపథ్యంలో ముఖ్యంగా, అమెరికాలో ట్రంప్ ఆంక్షల నేపథ్యంలో విద్యార్థుల ఆలోచన విధానంలో భారీ మార్పు వచ్చినట్టు నౌకరీ డాట్ కామ్ ఇటీవలి సర్వేలో వెల్లడైంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వచ్చిన తర్వాత ఇంజనీరింగ్ నేపథ్యంతో ఉద్యోగాలు వేగంగా దొరికే అవకాశం కన్పించడం లేదనే అభిప్రాయంతో పీజీ విద్య వైపు మొగ్గు చూపేవారి సంఖ్య క్రమంగా పెరుగుతున్నట్టు తేల్చింది.

### పెరుగుతున్న పోటీ

పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సులకు ఈ ఏడాది నిర్వహించిన ఉమ్మడి ప్రవేశ పరీక్షలో దరఖాస్తుల సంఖ్య గతంతో పోల్చుకుంటే పెరిగింది. 2021లో 23,187 మంది దరఖాస్తు చేస్తే, ఈ ఏడాది ఈ సంఖ్య 25,334కు చేరింది. ఎంటెక్, ఎం ఫార్మసీ వంటి కోర్సుల్లో చేరేందుకు విద్యార్థులు ఇష్టపడుతున్నారు. ఎక్కువమంది బీటెక్ విద్యార్థులు ప్రధానంగా ఎంబీఏని ఎంచుకుంటున్నారు. సాఫ్ట్‌వేర్ కంపెనీలతో పాటు బహుళజాతి సంస్థల్లో వస్తున్న మార్పులకు అనుగుణంగా వ్యాపార నేపథ్యమున్న ఉద్యోగాలు లభిస్తాయనే విశ్వాసంతో ఉన్నారు.

### అమెరికా కన్నా ఇదే బెటర్

ఏఐ రాకతో సాఫ్ట్‌వేర్ రంగం ప్రస్తుతం పూర్తిగా మారిపోయింది. ఫలితంగా యూఎస్ వెళ్ళినా పార్ట్‌టైం ఉద్యోగాలు చేయడం కుదిరే పనికాదని విద్యార్థులు భావిస్తున్నారు. తెలుగు రాష్ట్రాల నుంచి అమెరికా వెళ్ళే విద్యార్థుల్లో స్కిల్ ఉద్యోగాలు పొందుతున్న వారు 8 శాతం కూడా ఉండటం లేదని తేలింది. పార్ట్‌టైం ఉద్యోగాలు చేసే వెసులుబాటు లేకపోవడంతో అక్కడికెళ్లి అప్పుల పాలయ్యేకన్నా ఇండియాలో మంచి కాలేజీలో పీజీ చేయాలనే ఆలోచనతో విద్యార్థులున్నట్టు తెలుస్తోంది.

**పీజీ ప్రవేశ పరీక్షకు పెరిగిన దరఖాస్తులు**

| సంవత్సరం | దరఖాస్తులు |
|---|---|
| 2021 | 23,187 |
| 2022 | 14,921 |
| 2023 | 16,563 |
| 2024 | 22,712 |
| 2025 | 25,334 |

### రంగంలోకి కన్సల్టెన్సీలు

విద్యార్థుల ట్రెండ్ మారడంతో కన్సల్టెన్సీలు రంగంలోకి దిగుతున్నాయి. ఇంజనీరింగ్ పూర్తయిన వారిని అమెరికా పంపేందుకు వలవేసే కంపెనీలు ఇప్పుడు భారత్‌లో పలు పీజీ కోర్సుల్లో చేర్పేందుకు పోటీ పడుతున్నాయి. ముంబై, చెన్నై, ఢిల్లీ ప్రాంతాల్లోని ఎంబీఏ, ఎంటెక్, ఇతర అడ్మినిస్ట్రేషన్ కోర్సులు నిర్వహించే సంస్థలు సీట్లు పెంచుకున్నాయి. వీటి భర్తీ కోసం ఏజెంట్లను, కన్సల్టెన్సీలను రంగంలోకి దించుతున్నాయి. బీటెక్ పూర్తి చేసిన విద్యార్థులను ఏరికోరి టార్గెట్ చేస్తున్నాయి. పీజీ కోర్సుల్లో సరికొత్త అంతర్జాతీయ టెక్నాలజీని మార్పుగా చూపించి విద్యార్థులను ఆకర్షించే ప్రయత్నం చేస్తున్నాయి. పీజీలో విద్యార్థుల చేరికలను ఆహ్వానించదగ్గ పరిణామమే అయినప్పటికీ, కన్సల్టెన్సీల మోసాలకు బలికావద్దని విద్యారంగ నిపుణులు సూచిస్తున్నారు.